




## వార్షిక పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలి..

### ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి



వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 27
వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను,ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో అన్ని తరగతులను పరిశీలించి, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వార్షిక పరీక్షలు ఫిబ్రవరి లో ఉన్నాయని, విద్యార్థులందరూ రోజు కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులకు అర్థం కానటువంటి అంశాలు ఉంటే అధ్యాపకులను అడిగి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపారు. అలాగే ప్రాక్టికల్ పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు మరియు అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




## మహిత (లాభాపేక్షలేని సంస్థ)

**ప్రిన్స్ పైప్స్ లిమిటెడ్ మద్దతుతో మహిత ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ**

**మిత్ర హెల్ప్లైన్ నెంబర్ ప్రారంభోత్సవం (1800 233 8899)**

1994లో స్థాపించబడిన ఈ సంస్థ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో సామాజిక అభివృద్ధిపై దృష్టి పెడుతుంది, పట్టణ మురికివాడలు మరియు గ్రామీణ ప్రాంతాలలో లింగ సమానత్వం, మానవ మరియు బాలల హక్కులు, విద్య మరియు జీవనోపాధి మద్దతు వంటి అంశాలపై పనిచేస్తుంది.

ఈరోజు సదాశివపేట మండల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అంటే నందికంది, ఆత్మకూరు,పెద్దాపూర్, వెంకటాపూర్, నిజాంపూర్, కోల్కూరు, వెల్టూరు, కోనాపూర్ విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ.

4లో

ఈ కార్యక్రమం విద్యార్థుల విద్యా అవసరాలకు మద్దతు ఇవ్వడం మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నడుస్తుంది.

సంగారెడ్డి , అక్టోబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి

## సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు

### డిఎస్పి వెంకట్ రెడ్డి

కల్హే ర్ 27. అక్టోబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా ఎస్పి . పకంజ్ పరితోష్ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ డి. యస్.పి వెంకట్ రెడ్డి, కంగ్టి సి ఐ వెంకట్ రెడ్డి అద్వర్యంలో కల్హేర్ జూనియర్ కాలేజి యందు విద్యార్థులకు షి.టీం. ఏ. యస్ ఐ. తులిసి రామ్, ఉమెన్ కానిస్టేబుల్ చాంగు బాయి, ఇంచార్జి ఎస్ ఐ. నారాయణ, పోలీస్ సిబ్బంది కలిసి ఫోక్సో చట్టం, సైబర్ క్రైమ్ పై అవగహన కలిపించారు, వేదింపులకు గురి అయితే పోలీసుల కు సంప్రదించాలి అని, షి టీం ఎల్లపుడు అండగా ఉంటుంది, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 , చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లను ఉపయోగించుకోవాలి. పోలీసులు సలహాలు సూచనలు ఉపయోగించుకోవాలని సకాలంలో స్పందించి పోలీసులు సలహాలు సూచనలు ఉపయోగించుకోవాలని తక్షణకాలంలో స్పందించి నేరస్థులును తొందరగా గుర్తించడానికి వీలుంటుంది.




## పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీడ్రా నిర్వహణ

సంగారెడ్డి , అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.




2లో



4లో

## ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం సాధించాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష.**

# పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహణ

## కలెక్టర్ ప్రావీణ్య.. జిల్లాలో 101 షాపుల కేటాయింపుకు 4,432 దరఖాస్తులు



సంగారెడ్డి , అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి
జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్. గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు.నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్. గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపుకు గాను మొత్తం 4,432 దరఖాస్తులు అందాయి.100 మద్యం షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారీగా దరఖాస్తుదారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. 100 షాపుల కేటాయింపు పూర్తయింది. ఈ కార్యక్రమం మొత్తం ఫోటో, వీడియో చిత్రీకరణతో సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. షాపు నంబర్%-%24 కు సంబంధించి తక్కువ దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు రీ-నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్సైజ్‌అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్ చంద్ర , ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు

నారాయణఖేడ్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)



సంగారెడ్డి జిల్లామనూర్ మయి కోడ్ మద్దెల ప్రమాదాలు జరుగుతున్న భావి వద్ద తాత్కాలికంగా సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆదేశాలతో ప్రమాదం జరిగిన బాయి వద్ద రోడ్డును సోమవారం పరిశీలించారు.రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేయిస్తామని మనూర్ తాసిల్దార్ విష్ణు సాగర్ తెలిపారు.మనూర్ మయి కోడ్ మీదనుండి భారీ లోడుతో ఉన్న వాహనాలు వెళ్లరాదని పెను ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. భారీ వాహనాలు మాయి కోడ్ సైడ్ వెళ్లాలనుకుంటే పంచగమ్మ టు రానాపూర్ నుండి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేవన, సుబ్బన్న, శంకర్, మల్లప్ప, అంజయ్య, మనూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### చంద్రశేఖర్ ,అదనపు కలెక్టర్

### అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు ఉపయోగపడే నైపుణ్యం సిపిఆర్.



సంగారెడ్డి , అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-
గుండె పోటు లేదా శ్వాస తీసుకోవడంలో సమస్య వచ్చిన వ్యక్తికి వెంటనే సిపిఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు ఈ జీవరక్షణ నైపుణ్యాన్ని నేర్చుకోవాలి అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సి పి ఆర్ Cardio Pulmonary Resuscitation - CPR) పై జిల్లా స్థాయి అధికారులకు , సిబ్బంది కి అవగాహన సదస్సు నిర్వహించారు .
ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు తో సంభవించే మరణాలను సిపిఆర్ తో నిలుపుదల చేయవచ్చు అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సిపిఆర్ ప్రాముఖ్యతను , అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే నైపుణ్యం ప్రతి ఉద్యోగికి అవసరమని అభిప్రాయపడ్డారు. సిపిఆర్ పద్ధతులను ప్రదర్శిస్తూ, గుండె మసాజ్ , కృత్రిమ శ్వాస పద్ధతులపై వైద్యాధికారులు డా. శశికిరణ్, డా. దీప్తి, డా. జైపాల్ రెడ్డి ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మాజరాణి జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డా. నాగనిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

# 20 గొర్రెలు దుర్మరణం

### మరో ఏడుగొర్రెలు రెండు మేకలకు తీవ్ర గాయాలు

### బస్సు ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్న కాపరి అంజప్ప



కొల్చారం, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి)
ఆర్టీసీ బస్సు గొర్రెల మంద పైకి దూసుకెళ్లడంతో సుమారు 20 గొర్రెలు మృత్యువాత పడగామరో ఏడు గొర్రెలు, మరో ఏడు గొర్రెలు రెండు మేకలు తీవ్ర గాయాల పాలైన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుం ది. పోలీసులు స్థానికుల కథనం ప్రకారం నారాయణపే ట జిల్లా జాజాపూర్ గ్రామానికి చెందిన కురుమ నరసింహులు లుకు చెందిన గొర్రెల మందను పలువురు కాపరులు కొడిపల్లి నుండి కొల్చారం మండలంలో ని ఏడుపాయలకు మేత కొరకు తోలుక పోతున్నారు. ఈ క్రమంలో జేబీఎస్ నుండి మెదక్ డిపోకు వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అతివేగంగా వచ్చి మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపై కొల్చారం శివారులోని దిన్న గుప్పడి కల్వర్టు వద్ద గొర్రెల మంద పైకి దూసుకెళ్లింది. దీంతో 20 గొర్రెలు బస్సు కిందపడి నుజ్జునుజ్జు అయి ప్రాణాలు కోల్పోగా, మరో ఏడు గొర్రెలు రెండు మేకలు తీవ్ర గాయాల పాలయ్యాయి. కాపరి అంజప్ప మంద వెనకాల నడుస్తూ వేగంగా దూసుకొస్తున్న బస్సును గమనించి డ్రైవర్ కి చెయ్యి చూపిస్తూ ఆపమని సైగ చేసినా కూడా డ్రైవర్ అది గమనించకుండా స్పీడ్ గా బస్సును పోనిచ్చాడు. దీంతో అంజప్ప ఒక్క ఉదుటులో పక్కకు దూకి తృటిలో ప్రాణాలు రక్షించుకున్నాడు. ఇదిలా ఉండగా గాయపడిన గొర్రెలు రోడ్డుపై చల్లచెదురుగా పడి ఉండగా వెనకాలే వస్తున్న మరో డీసీఎం మూలమలుపు వద్ద ఒక్కసారిగా వచ్చి పడి ఉన్న గొర్రెలను చూసి వాటిని తప్పించబోయి సైడు రేలింగ్ కు ఢీ కొట్టి అక్కడే ఆగిపోవడంతో మరో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది. గొర్రెల కాపరులు, అంజప్ప మాట్లాడుతూ తాము ప్రతి ఏడాది మందలను తోలుకొని మెదక్ జిల్లాలోని ఏడుపాయల వరకు వచ్చి మేపుకొని తిరిగి వెళ్తాము అని అన్నారు. ఈసారి ముందుగా పటన్ చెరువు లో కొన్ని రోజులు మేపుకొని నర్సాపూర్ మేపుకొనిమీదుగా ఏడుపాయల వైపు వస్తున్నామని అన్నారు. ఈ ఘటనలో ఒక్కో గొర్రెకు 15000 చొప్పున సుమారు మూడు లక్షల వరకు నష్టపోయాం అన్నారు. ప్రభుత్వము తమను ఆదుకొని నష్టపరిహారము ఇప్పించాలని గొర్రెల కాపరులు కోరారు. కొల్చారం ఎస్సై మొయినుద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని ఘటనకు కారణమైన బస్సును పోలీసు స్టేషన్కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## సిర్గాపూర్ నూతన్ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమారు




**సిర్గాపూర్ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల నూతన తహసీల్దార్ కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు సహకరించాలని కోరారు.

## నూతన తహసీల్దార్ ను సన్మానించిన రిటైర్డ్ ఆర్ఐ




సిర్గాపూర్ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల నూతన తహసీల్దార్ కిరణ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రిటైర్డ్ ఆర్ఐ(గిరిధావర్) ఎం. నారాయణ మర్యాద పూర్వకంగా కలిసి షాల్వతతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు సీహెచ్ రాజా మల్లయ్య, ఎం.నాగభూషణం షాల్వతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.

## నాగల్ గిద్ద నూతన తహసిల్దారు సన్మానించిన అంబేద్కర్ పూలే సేవా సమితి



**నాగల్ గిద్ద అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండల నూతన తహసిల్దార్ ను సోమవారం అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరి, డివిజన్ అధ్యక్షులు ఎస్.నర్సిములు, కార్యదర్శి గణపతి, యువ నాయకులు సూర్య ప్రకాశ్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి షాల్వతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రక్తదానం మహాదానం

రక్తం అందక మంది 1,50,000 మృతి,,,, ప్రతి ఒక్కరు రక్తదానానికి సిద్ధం కావాలి,,,,,, యు వకులు ముందుకు వచ్చి రక్తం ఇవ్వడం ఆనందకర విషయం,,,,, ప్రజా జ్యోతి రామాయంపేట అక్టోబర్ 27 రక్తదానం మహాదానమని దానివల్ల ఎందరో ప్రాణాపాయ స్థితి నుండి చిరంజీవులు అవుతారని రక్తదానం చేయడానికి అందరు సిద్ధం కావాలని తూప్రాన్ డివిస్పి నరేందర్ గౌడ్ అన్నారు, సర్కిల్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్నేహ బంధు మరియు పోలీసులు రామాయంపేట పోలీసులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తూప్రాన్ డివిస్పి నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 1,50,000 మంది రక్తం అందగా మరణిస్తున్నారన్నారు



అవసరమైన సమయానికి రక్తం ఇస్తే ఎందరో చిరంజీవులుగా మారతారన్నారు అందుకే రక్త దానం అనేది ఎన్నికైన గొప్ప విషయం అన్నారు ప్రమాదాల్లో క్షతగాత్రులైన వారికిరక్తం బాగా సహకరిస్తుందన్నారు సమయానికి రక్తం అందిస్తే వారికి నూతన జీవితం అందించడం జరుగుతుందన్నారు యువత చాలామంది ఈరోజు రక్తదానికి సహకరించడం నూతన జీవితాలను వెలిగించడం జరుగుతుందన్నారు రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్



రామాయంపేట ఎస్సై ఆర్ బాలరాజ్ నిజాంపేట్ ఎస్సై రాజేష్ నార్సింగ్ ఎస్ఐ సృజన పోలీసులుతదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు స్నేహబంధు లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే మరో ఉద్యమానికి సిద్ధం వెంకట్ నాయక్

**నారాయణఖేడ్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి )**
రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో త్వరలోనే మరో ఉద్యమానికి సిద్ధమవుతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర టిజి ఎస్ పి డి సి ఎల్ కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణఖేడ్ లో తనకార్యలయం లో వెంకట్ నాయక్ మాట్లాడుతూ... విద్యుత్ సంస్థల్లో ఎక్కడా లేని విధంగా ఒకే సంస్థలో రెండు రూల్స్ అమలు చేసి ఆర్టిజన్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని వారు ఆరోపించారు.



ఈ సందర్భంగా ఐదు డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ నాగు కార్మికులకు విద్య అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ ద్యోగులకు ఏపీఎస్ఈబి రూల్స్ అమలుచేయాలని, ఆర్టిజన్ లుగా గుర్తించకుండా మిగిలిపోయిన కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఆన్ మ్యాన్ వర్కర్స్ రెగ్యులర్ చేయాలని, పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు ఇచ్చి, 30 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గోరక్షణ అనే అంశంపై రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి

## విద్యార్థి యూసుఫ్ బాబా.

## విద్యార్థిని అభినందించిన మండల విద్యాధికారి దశరథ్.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**
మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోగరుపల్లి విద్యార్థి యూసుఫ్ బాబా 9వ తరగతి విద్యార్థి గోరక్షణ అనే అంశంపై రాష్ట్రస్థాయిలో వ్యాసరచనలో పాల్గొని తృతీయ బహుమతి విజేతగా నిలవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్, కిష్టయ్య, డి శ్రీనివాస్, జ్యోతి, నీలవేణి, నరేందర్, శ్రీనివాస్ వెంకటేశం, మంజుల, రాములు, వేణుగోపాల్,
గో సంరక్షణ అంశం గోలనే పెంచడం ద్వారా పాడిపంటలకు ఉపయోగకరమని,



ఆవు పేడ ద్వారా వ్యవసాయదారునికి మందులు లేకుండా పంటలు పండించవచ్చునని, సేంద్రియ ఎరువుల తయారు చేయుటకు ఎంతో ఉపయోగమని, ఆవు మూత్ర విసర్జన ద్వారా మానవునికి ఎంతో ఉపయోగ ఉంటుందని పేడ ద్వారా గోబర్ గ్యాస్ తయారు చేసుకొని ఇళ్లలో దీపాలంకరణ చేసుకోవడానికి సులభతరమని, ఆవులు ఇచ్చు పాల ద్వారా మానవుని పెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని
విద్యార్థికి రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి వచ్చినందుకు విద్యార్థి తల్లిదండ్రులను విద్యార్థి ని కొనియాడారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం సాధించాలి

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)చంద్రశేఖర్**

**ప్రజావాణిలో 59 దరఖాస్తులు**

**సంగారెడ్డి , అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కి 59 దరఖాస్తులు అందాయి . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

## వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష.



**సంగారెడ్డి , అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసిన అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సంవత్సరానికి గాను 3,750 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు అర్హత ప్రకారం ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తెలంగాణ సూక్ష్మ నీటి సేద్యం , సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ , రాష్ట్రీయ కృషి వికాస్ యోజన , జాతీయ వెదురు మిషన్ ,వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం వంటి పథకాల అమలు ప్రగతిని సమీక్షించారు.ప్రతి పథకం రైతుల స్థాయిలో ఫలితాలను ఇవ్వాలంటే సమయపాలనతో పాటు సాంకేతిక మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ విస్తరణ ఉండాలి అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో ఆదాయాన్ని పెంచే పంటగా మారేలా అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి అని సూచించారు.

ఆయిల్ పామ్ సాగు విస్తరణలో భాగంగా గోద్రెజ్ ఆగ్రోవేట్ ఆధ్వర్యంలో మండల వారీగా రైతుల అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆమె సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సి.హెచ్. పండరి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఏడీఎస్ అధికారులు, ఉద్యాన విభాగ సిబ్బంది, గోద్రెజ్ ఆగ్రోవేట్ జనరల్ మేనేజర్ స్వీటీ వేగుంట, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిత (లాభాపేక్షలేని సంస్థ)

**సంగారెడ్డి , అక్టోబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** 1994లో స్థాపించబడిన ఈ సంస్థ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో సామాజిక అభివృద్ధిపై దృష్టి పెడుతుంది, పట్టణ మురికివాడలు మరియు గ్రామీణ ప్రాంతాలలో లింగ సమానత్వం, మానవ మరియు బాలల హక్కులు, విద్య మరియు జీవనోపాధి మద్దతు వంటి అంశాలపై పనిచేస్తుంది.

ఈరోజు సదాశివపేట మండల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అంటే నందికంది, ఆత్మకూరు,పెద్దాపూర్, వెంకటాపూర్, నిజాంపూర్, కోల్కూరు, వెల్టూరు, కోనాపూర్ విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ.

ఈ కార్యక్రమం విద్యార్థుల విద్యా అవసరాలకు మద్దతు ఇవ్వడం మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నడుస్తుంది.

**ముఖ్యాంశాలు**

1) అడిషనల్ కలెక్టర్ చంద్రశేకర్ గారిచే ప్రతి విద్యార్థికి 10000/- రూపాయలు స్కాలర్షిప్ 75 మంధి విధ్యార్థులకు 7,50,000/- ఏడు లక్షల యాబై వేయిల రూయపాయల చెక్కు అందించడం జరిగింది.

2) జిల్లా విధ్యాధికారి వెంకటేశ్వర్లు గారిచే మహిత - మిత్ర హెల్ప్లైన్ నెంబర్ ప్రారంబోత్సవం.

3) BRIGHT FUTURES: COURSES & CAREERS AFTER CLASS 10 బుక్ లాంచ్ చేయడం జరిగింధి.

**లబ్ధిదారులు:** సుమారు 75 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం నుండి ప్రయోజనం పొందుతారు.

**లక్ష్యం:** విద్యా అంతరాన్ని తగ్గించడం మరియు వెనుకబడిన విద్యార్థులకు సమాన అవకాశాలను అందించడం.



**కోట్:** అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, 'వ్యక్తిగత సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి మరియు సామాజిక పురోగతిని నడిపించడానికి విద్య కీలకమని విశ్వసిస్తు న్నాము. "స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమం వెనుకబడిన విద్యార్థులు వారి విద్యా లక్ష్యాలను సాధించడానికి సాధికారత కల్పించే దిశగా ఒక అడుగు. 'జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిత చేస్తున్న పనిని అభినందిస్తున్నాము అన్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మాపిల్లల కోసం స్కాలర్ షిప్ లు ఇవ్వడం సంతోషకరం మరియు విద్యార్థుల అభివృద్ధికి భవిష్యత్ లో ఇది చాలా సహాయపడుతుందన్నారు. మిత్రహెల్ప్ లైన్ నెంబర్ కెరీర్ కౌన్సెలింగ్ మరియు మార్గ దర్శకత్వం కొరకు అందరూ జిల్లా విద్యార్తులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

**మిత్రహెల్ప్ లైన్ నెంబర్ కెరీర్ కౌన్సెలింగ్ మరియు మార్గదర్శకత్వం**

1. 10వ తరగతి, 12వ తరగతి లేదా గ్రాడ్యుయేషన్ తర్వాత విద్యార్థులు వివిధ కెరీర్ ఎంపికలను అన్వేషించడంలో సహాయపడుతుంది.కోర్సులు, వృత్తి శిక్షణ మరియు ప్రవేశ పరీక్షలపై సమాచారాన్ని అందిస్తుంది. గైడెడ్ సంభాషణల ద్వారా బలాలు, ఆసక్తులు మరియు ఆప్టిట్యూడ్‌లను గుర్తించడంలో సహాయపడుతుంది.వ్యక్తిగత లక్ష్యాలు మరియు విద్యా నేపథ్యం ఆధారంగా కెరీర్ ప్లానింగ్‌పై సలహాలను అందిస్తుంది.

2. విద్యా మరియు అధ్యయన సంబంధిత మద్దతు విద్యార్థులు పరీక్ష ఒత్తిడి, ప్రేరణ లేకపోవడం లేదా విషయాల గురించి గందరగోళాన్ని ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ప్రభావవంతమైన అధ్యయన అలవాట్లు, సమయ నిర్వహణ మరియు లక్ష్య నిర్దేశంపై వారికి మార్గనిర్దేశం చేస్తుంది.

3. భావోద్వేగ మరియు మానసిక ఆరోగ్య మద్దతువిద్యా లేదా కెరీర్ ఎంపికలకు సంబంధించిన ఆందోళన, ఒత్తిడి లేదా తోటివారి ఒత్తిడికి కౌన్సెలింగ్‌ను అందిస్తుంది.విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి కోల్పోయినట్లు, గందరగోళంగా లేదా ఒత్తిడికి గురైనట్లు భావించినప్పుడు మాట్లాడటానికి సురక్షితమైన స్థలాన్ని అందిస్తుంది.

ప్రిన్స్ పైప్స్ లిమిటెడ్ మద్దతుతో మహిత ఎన్జీఓ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించడం, ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ,మహిళలకు జీవనోపాధిని అందించడం మరియు రైతులు మరియు మహిళలకు అనేక అవగాహన కార్యకలాపాలను అందించడం లక్ష్యమని మహిత సంస్థ కోఆర్డినేటర్ బాలచంద్రం అన్నారు.

**పాల్గొన్నవారు:**

చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్, వెంకటేశ్వర్లు, జిల్లా విధ్యా శాఖ అధికారి, లలితా, జిల్లా సంక్షేమ అధికారి, స్వామి జిల్లా కో-ఆర్డినేటర్ , బాలచంద్రం రాష్ట్ర కోఆర్డినేటర్ మహిత సంస్థ, స్వప్న ఉపాధ్యాయురాలు జెడ్.పి.హెచ్.ఎస్ నంది కంది, శ్రీమతి ప్రణీత, అనూష కౌన్సిలర్, శ్రీ రాజు సత్యప్రకాష్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, ప్రశాంత్ కో-ఆర్డినేటర్ పాల్గొన్నారు.

**మరిన్ని వివరాలకు సంప్రదించండి:**
**కె. బాలచంద్రం, మహిత**
9490900866




**విద్యకు మద్దతు ఇవ్వడానికి మరియు భవిష్యత్తు తరాలకు సాధికారత కల్పించడానికి కలిసి పనిచేద్దాం!**